క్లుప్తంగా

మూల పెద్దమ్మకు ప్రత్యేక పూజలు



అమ్మవారికి హారతినిస్తున్న పండితులు

దొర్నిపాడు: మండలంలోని డబ్ల్యూగోవిందిన్నె గ్రామంలో వెలసిన మూలపెద్దమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్దమ్మా.. చల్లగా చూడమ్మా అంటూ గాజులు, నిమ్మకాయలు, చీరలు, పిండివంటలు సమర్పించి మొక్కులు చెల్లించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

కొనసాగుతున్న తిరుప్పావై పాశురం



రంగరామానుజాచార్యులను సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక సంజీవనగర్ రామాలయంలో ఆదివారం శ్రీభగవత్ సేవా సమాజ్, తిరుమల తిరుపతి దేవస్థానం ఆల్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 21వ రోజు పాశురాన్ని భక్తులకు వివరించారు. హయగ్రీవాచారి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఆవులాంటివాడని, అవిచ్ఛిన్నమైన పాలధారలా జ్ఞానాన్ని ప్రసరింపజేస్తారని, జ్ఞానం అనే ఆ పాలను నింపుకొనే పాత్రలే శిష్యులని నేటి పాశురం విశిష్టత గురించి భక్తులకు వివరించారు. అనంతరం ఆల్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారి రంగరామానుజాచార్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ పది మందికి తెలియజేయాలని, శ్రీకృష్ణ భగవానుల విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం ఆయనను ఆలయ నిర్వాహకులు సూరయ్య, హయగ్రీవాచార్యులు శాలువాతో సన్మానించారు. మధుసూదన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



ఎంపికైన నూతన కార్యవర్గం

ఆళ్లగడ్డ: స్థానిక విశ్వశాంతి విద్యానికేతన్‌లో ఆదివారం నంద్యాల జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర, పీడీ చంద్రశేఖర్, లీగల్ అడ్వైజర్ వినోద్‌కుమార్, కర్నూలు జిల్లా సెక్రటరీ విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. నంద్యాల జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన చైర్మన్‌గా శ్రీనాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా బ్రహ్మానందరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శిగా ఉమాదేవి, ట్రెజరర్‌గా సుబ్బారావును ఎన్నుకున్నారు.

చిత్రకళ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన చిన్నారులతో కోటేష్

నంద్యాల(అర్బన్): జాతీయ స్థాయి చిత్రకళ పోటీల్లో చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ ఆర్ట్ అకాడమీ విద్యార్థులు అవార్డులు సాధించారని అకాడమీ నిర్వాహకుడు కోటేష్ తెలిపారు. డిసెంబర్ 29న నెల్లూరులోని అమీర్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి చిత్రకళా పోటీలు జరిగాయన్నారు. పోటీల్లో తమ చిన్నారులు 8 మంది సిన చిత్రాలను పంపాగా.. ఆదివారం కొరియర్ ద్వారా అవార్డులు, పతకాలు పంపారని చెప్పారు. అవార్డులు అందుకున్న చిన్నారులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. అవార్డులు పొందిన విద్యార్థుల్లో సమిత, శ్రేష్ఠ, ఫర్హానా, నీతుకృష్ణశ్రీ, మేఘన, భానుతేజ ఉన్నారన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

రుద్రవరం: వెగలపల్లె పొలిమేరలో వెలసిన లక్ష్మీ గోదా సమేత వాసాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శుభ్రత పనులు చేపట్టారు. ఈ నెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో తగిన ఏర్పాట్లు చేపటినట్లు ఆలయ నిర్వాకులు మధుసూదన్‌రెడ్డి, రంగనాయకులు, నరసింహులు తెలిపారు. గతేడాది వైకుంఠ ఏకాదశికి లక్ష మంది భక్తులు వచ్చారని, ఈ ఏడాది మరింత పెరిగే అవకాశముండటంతో వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

అమ్మవారికి పల్లకీ సేవ

శ్రీశైలంటెంపుల్: శ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల ఉత్సవమూర్తులకు ఆదివారం సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పల్లకీ సేవ నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉత్సవమూర్తులను ఆశీనులుగావించి ప్రత్యేక పూజలు చేసి, మేళతాళాలతో ఆలయ ప్రదక్షిణ చేశారు.

వేంకటేశ్వరుడి వైభవం

- దిన దిన ప్రవర్ధమానంగా వాసాపురం వేంకటేశ్వరుడి ఆలయం
- 850 ఏళ్ల క్రితం వెలసిన ఆలయం
- 60 ఏళ్లుగా నిలిచిన పూజలు
- 2016లో ఆలయ జీర్ణోద్ధరణ
- నూతనంగా తీర్చిదిద్దిన ఆలయానికి పెరుగుతున్న భక్తుల సంఖ్య
- శనివారం 10వేల మందికి పైగా దర్శించుకుంటున్న భక్తులు

కోర్కెలు తీర్చే కలియుగ దైవంగా భక్తుల మనస్సుల్లో కొలువై విరాజిల్లుతున్నాడు వాసాపురం వేంకటేశ్వర స్వామి. భక్తులను అనుగ్రహిస్తుండటంతో వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివస్తున్నారు. శనివారం స్వామి వారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వేకువజాము నుంచి భక్తుల రాక మొదలవుతుంది. కనీసం పదివేల మంది స్వామిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. రుద్రవరం మండలం అప్పనపల్లె దారిలో వెలసిన వాసాపురం వేంకటేశ్వర స్వామి ఆలయం నిత్యం భక్తులతో అలరారుతోంది. – రుద్రవరం

వాసాపురం నామధేయం ఇలా..

చోళరాజుల పరిపాలన అంటే దాదాపు 850 ఏళ్ల క్రితం మండలంలోని కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లె పొలిమేర చుట్టు పక్కల వివిధ పేర్లతో 8 గ్రామాలు ఉండేవి. వాటిలో వాసాపురం ఒకటి. నాడు చుట్టు పక్కల గ్రామాల వారు అందరూ కలిసి వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారు. అప్పట్లో అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ సమయంలోనే ఈ ఆలయం ప్రతిష్ఠ జరిగినట్లు పలువురు స్థపతులు చెబుతున్నారు. ఏటా తిరునాల, పెద్ద రాతి దూలం పోటీలు నిర్వహించేవారు. కాలక్రమేణ అనివార్య కారణాలతో 7గ్రామాలు కనుమరుయ్యాయి. మిగిలింది వాసపురం గ్రామం ఒక్కటే. అయినప్పటికీ మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శుభకార్యాలు నిర్వహించేవారు. దీంతో స్వామి వారిని వాసాపురం వేంకటేశ్వడిగా పిలవబడుతున్నారని స్థానిక కథనం.

ఆలయ జీర్ణోద్ధరణకు అంకురార్పణ..

కొండమాయపల్లెకు చెందిన శింగతల వంశీయులకు వాసాపురం వేంకటేశ్వర స్వామి కులదైవం. ఆ కుటుంబీకులు కాస్త ఆర్థికంగా మెరుగ్గా ఉండటంతో ఆ కుటుంబీకులంతా కలిసి 2015లో ఆలయ జీర్ణోద్ధరణపై చర్చించారు. ఆ వంశీయులు ఒక్కో ఇంటి నుంచి రూ.2లక్షలు విరాళం ఇచ్చేందుకు ముందుకొచ్చారు. వారికి రుద్రవరానికి చెందిన ఎల్‌వీ.రంగనాయకులు, స్టాంప్ రైటర్ నరసింహులు, నంద్యాలకు చెందిన ప్రముఖ వైద్యులు హరినాథరెడ్డి తదితరులు తోడుగా నిలిచారు. 2016 మే నెలలో ఆలయ జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం చుట్టి లక్ష్మీ,గోదా సమేత వేంకటేశ్వర స్వామి, మహా త్రిపుర సుందరీ మానస లింగేశ్వర స్వామి వారి ఆలయాల నిర్మాణాలు పూర్తిచేశారు.



నూతనంగా నిర్మించిన స్వామి వారి ఆలయం

60 ఏళ్లుగా నిలిచిన పూజలు..

850 ఏళ్ల క్రితం వెలసి విశేష పూజలందుకున్న స్వామి వారికి పలు కారణాలతో 60 ఏళ్ల పాటు పూజలకు నోచుకోలేదు. భక్తుల రాకపోకలు నిలిచాయి. అటుగా వెళ్లేవారే కరువయ్యారు. దీంతో ఆలయంలో ధూప దీప నైవేద్యాలు కొరవడి వారి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ఆలయం గోడలు కూలి, పిచ్చి మొక్కలు పెరిగి పోవడంతో అటు వైపు వెళ్లేందుకు భక్తులు జంకేవారు.



850 ఏళ్ల నాటి స్వామి వారి పాత విగ్రహం

ఎక్కడా లేనట్లుగా నవగ్రహాలు..

ఆలయ నిర్మాణం పూర్తి కాగానే ఎక్కడా లేనట్లుగా ఆలయ ప్రాంగణంలో దంపతులతో కూడిన నవగ్రహ విగ్రహాలు ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రత్యేకత. అలాగే.. ఆంజనేయస్వామి, నాగులకట్ట, వరాహ, గరుత్మంతుడు, జయుడు విజయుడు, నందీశ్వరుడు, కోనేరు వంటివన్నీ నిర్మించారు. ప్రస్తుతం పురాతన విగ్రహాల ప్రతిష్ఠ కోసం ప్రత్యేకంగా బాలాలయం నిర్మితమవుతోంది. ఇప్పటికే స్వామి వారి సన్నిధిన కార్యక్రమాలు నిర్వహించేందుకు దాదాపు 250 మంది కమబిటీ సభ్యులుగా చేరారు. వారు, దాతలు,భక్తుల సహకారంతో కలిసి కోట్లాది రూపాయలు వెచ్చించి ఆలయాన్ని తీర్చిదిద్దారు. 2022 మే నెలలో ఆలయ, విగ్రహ, ధ్వజ ప్రతిష్ఠ గావించారు. నాటి నుంచి స్థానికులతో పాటు చుట్టుపక్కల, ఉమ్మడి రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారు. ఇటీవల నంద్యాల, గాజులపల్లె, కోవెలకుంట్ల ,బనగానపల్లె, చాగలమర్రి తదితర ప్రాంతాల నుంచి భక్తులు కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.

స్వామి వారు విరాజిల్లుతున్నారు



వేంకటేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ, ప్రతిష్ఠోత్సవం పూర్తయిన నాటి నుంచి భక్తుల సంఖ్య అమాంతం పెరిగింది. స్వామి వారి కైంకర్యాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నాం. స్వామి వారిని దర్శించుకొని తమ సమస్యలు చెప్పుకోవడంతో పరిష్కారం అవుతున్నాయని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు చెబుతున్నారు. స్వామి వారి వైభవం వివిధ ప్రాంతాలకు విస్తరిస్తుండటంతో భక్తుల సంఖ్య ఏటికేట పెరుగుతోంది. ఆయన మహిమలు ఇంకా విస్తరించాల్సి ఉంది. – వారణాసి గోపీశర్మ, అర్చకులు



నూతనంగా నిర్మితమవుతున్న బాలాలయం



వాసాపురం ఆలయంలో ప్రతిష్ఠించిన వేంకటేశ్వర స్వామి విగ్రహం

అంతా స్వామి మహిమ



వాసాపురం వేంకటేశ్వర స్వామి మా కులదైవం కావడం ఓ వరం. స్వామి వారే తన ఆలయానికి పూర్వ వైభవం తెప్పించుకునేందుకు మా శింగతల వంశీయుల్లో సంకల్పాన్ని కల్పించారు. మా వెనుక ఆ స్వామి ఉండే ముందుకు నడిపించారు. ఆలయ అభివృద్ధి ఇంతటితో ఆగలేదు. ఇంకా పలు అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఇప్పటికే రుద్రవరం నుంచి అప్పనపల్లె మీదుగా పెద్దకంబలూరు, సీఎం రోడ్డు వరకు తారు రోడ్డు వేయించారు. అలాగే రుద్రవరం నుంచి అప్పనపల్లె దారిలో రాత్రి సమయాల్లో వెలిగేలా విద్యుద్దీపాలు వేయించాం. ఇలా చేయించాల్సి చాలా ఉంది.

– మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్

పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ వెంకటేష్

దొర్నిపాడు: తల్లిదండ్రులు తమ పిల్లలకు సరదాకో లేదా ముచ్చట కోసం ద్విచక్ర వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ వెకంటేష్ హెచ్చరించారు. ఆదివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల తనిఖీ నిర్వహించి 20 కేసులు నమోదు చేసి రూ.10వేల జరిమానా విధించారు.ఆయన మాట్లాడుతూ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు, వాహనాల యాజమానులపై కేసులు నమోదు చేయించి రిజిస్ట్రేషన్ రద్దు చేయిస్తామన్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్రవాహనదారులే అధిక శాతం మరణిస్తున్నట్లు చెప్పారు అలాగే ప్రతి వాహనదారుడు ధ్రువపత్రాలు కల్గిఉండాలని సూచించారు. హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. పరిమతికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకోరాదని, వేగంగా వెళ్లకూడదని ఆటోవాలాలను హెచ్చరించారు.

స్వర్గధామానికి విరాళం



స్వర్గధామం సేవకులకు దుస్తులు అందజేస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): నంద్యాల పట్టణంలోని హిందూశ్మశాన వాటిక స్వర్గదామంలో దాతల సహకారంతో మూడు సేవా కార్యక్రమాలకు విరాళాలు గౌరవాధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ ఆధ్వర్యంలో అందజేశారు. శ్మశాన వాటికలో అహ్లాదకర మొక్కలతో, బృందావనంలో కూర్చుకునేందుకు రాతి బేంచీలను వైఎస్సార్‌సీపీ నాయకుడు నెరవాటి సత్యనారాయణ, ప్రతి రోజూ ప్రవచనాలు, వేదాంత, పౌరాణిక భగవద్గీత శ్లోకాలను వినిపించేందుకు మైక్‌సిస్టమ్‌ను మంచి కంటి హరిగోపాల్ అందజేశారు. తాగునీటి సౌకర్యం కోసం మిషన్‌ను వైఎస్సార్‌సీపీ మాజీ కౌన్సిలర్ కత్తిశంకర్ అందజేశారు. స్వర్గధామంలో పని చేస్తున్న సేవకులకు లయన్స్‌క్లబ్ బాబురావు నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో శేషుబాబు, కృష్ణమూర్తి, రామకృష్ణ, శ్రీనివాసులు, దుర్గాప్రసాద్, బాబురావు, హరి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నంద్యాల డివిజన్ పరిధిలోని బీసీ హాస్టళ్లలో నిర్వహించే ప్రేరణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి ముస్తాక్ అహమ్మద్ కోరారు. స్థానిక బీసీ హాస్టల్‌లో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లిష్, గణితం, భౌతిక శాస్త్రం, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన అధ్యాపకులతో తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి బీసీ సంక్షేమ శాఖకు పేరు తీసుకొని రావాలని సూచించారు. వార్డెన్లు సువర్ణ, హరిత, చైతన్యలక్ష్మి, మద్రమ్మ, వేణుగోపాల్, సురేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడికి గౌరవ డాక్టరేట్



గౌరవ డాక్టరేట్‌ను అందుకుంటున్న దాల్‌మిల్ అమీర్

బొమ్మలసత్రం: వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్ సామాజిక సేవను గుర్తించి అమెరికా యూనివర్సిటీ గ్లోబల్ పీస్ సంస్థ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆదివారం పుదుచ్చేరిలో జరిగిన సన్మాన కార్యక్రమంలో అమీర్ పాల్గొని డాక్టరేట్‌ను అందుకున్నారు. కొంత కాలంగా పేద ప్రజలకు సహాయ సహకారాలు, సేవలందిస్తున్నారు. ట్రైబల్, పేదల కాలనీల్లో అమీర్ మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనాథ చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులకు పలు రకాలైన పరికరాలతో పాటు వారికి అవసరమయ్యే నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ సేవలకు గుర్తించి అమెరికా యూనివర్సిటీ గ్లోబల్ పీస్ సంస్థ వైస్ ఛాన్సలర్‌లు డాక్టర్ ప్రతిమ, డాక్టర్ మధుకిషన్, పుదుచ్చేరి శాసనసభ స్పీకర్ ఎంఆర్ సెల్వం, ప్రభుత్వ విప్ వి.ఆర్ముగం, హైకోర్టు న్యాయమూర్తి ఎస్.ముత్తువేలు, జిల్లా ఎస్పీ వి.భాస్కరన్, డాక్టర్ హెచ్‌ఎండీ ముజాహిద్.. ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

కోలుకోలేక యువకుడి మృతి


ఆళ్లగడ్డ: ఆర్థిక ఇబ్బందులతో నెల రోజుల క్రితం ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. ప్రస్తుతం కోలుకోలేక ఆదివారం మృతి చెందిన ఘటన మండలంలోని ఓబుళంపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మల్లికార్జున (25) 28 రోజుల క్రితం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించగా కుటుంబ సభ్యులు కర్నూలుకు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కాగా.. వ్యవసాయంలో నష్టాలు రావడం, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో మనస్థాపానికి గురై బలవన్మరణానికి కారణమని బంధువులు పేర్కొన్నారు. మృతుడికి గతేడాదే వివాహం కాగా ప్రస్తుతం భార్య గర్భిణి. రూరల్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విష పురుగు కాటుతో మహిళకు అస్వస్థత

రుద్రవరం: మండలంలోని ఆర్.నాగులవరం గ్రామానికి చెందిన దస్తగిరమ్మ అనే మహిళ విషపురుగు కాటుతో అస్వస్థతకు గురైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. బాధితురాలు ఆదివారం తోటి కూలీలతో కలిసి మొక్కజొన్న పొలంలో పనులకు వెళ్లింది. అక్కడ వ్యవసాయ పనులు చేస్తుండగా విష పురగు కాటు వేసింది. గమనించి తోటి కూలీలు వెంటనే కుటుంబ సభ్యులకు తెలిపి చికిత్స నిమిత్తం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

దస్తూరిపై పట్టు.. మార్కులు రాబట్టు

- పరీక్షల్లో చేతిరాతకు ప్రాధాన్యత
- పది, ఇంటర్ విద్యార్థులు రాతపై దృష్టి సారించాలంటున్న నిపుణులు



Company Address
Sub: Application letter for Software developer.

Dear Sir/Madam

I am writing to express my interest in the Software developer position, which was advertised on your Company website March 2022. Through the skills and experiences listed below, I believe to be a strong candidate for this job.

Having the professional and academic experience in computer and software engineering, the field of programming and developmen

నంద్యాల(న్యూటౌన్): పరీక్ష రాసే విద్యార్థుల చేతి రాత బాగుంటే మూల్యాంకనం చేసే వారికి సులువుగా అర్థమవుతుంది. ఫలితంగా మంచి మార్కులు వేస్తారు. చేతి రాత బాగాలేకపోతే మూల్యాంకనం చేసే వారికి సమాధానం అర్థం కాకుంటే ఒక మార్కు లేదా అర మార్కు తగ్గే అవకాశం ఉంటుంది. ఇది మొత్తం మార్కులపై ప్రభావం చూపి ర్యాంకు తగ్గే అవకాశం లేకపోలేదు. ఇంటర్, పది పరీక్షలకు రెండు నెలలకు పైగా సమయం ఉన్నందున విద్యార్థులు ప్రతి రోజూ అరగంట చేతి రాతపై సాధన చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. పరీక్షల్లో చేతిరాత ఎలా ఉండాలో నిపుణుల మాటల్లోనే...

- విద్యార్థుల ఆన్సర్ షీట్, (బుక్‌లెట్)లో సమాధానాలను స్పష్టంగా రాయాలి.
- నాలుగు వైపులా మార్జిన్లు వేసుకుంటే అందంగా ఉంటుంది.
- బుక్‌లెట్ ఎడమవైపు రెండున్నర సెంటీమీటరు, కుడి వైపు, పైనా, కింద ఒకటిన్నర సెంటీ మీటరు బార్డర్ వేసుకోవాలి.
- ఒక లైన్, మరో లైనుకు ఒకటిన్నర సెంటీమీటరు గ్యాప్ ఇవ్వాలి.
- పదానికి, పదానికి అన సెంటీమీటరు స్పేస్ ఇవ్వాలి.

సాధనతోనే చక్కటి చేతిరాత సాధ్యం



చక్కటి చేతి రాత సాధనతోనే సాధ్యం కాగలదు. పరీక్షలకు ఇంకా సమయం ఉన్నందున విద్యార్థులు అక్షరాలను గుండ్రంగా రాసేందుకు సమయం కేటాయించి సాధన చేయాలి. చాలామంది తొలి ప్రశ్నకు గుండ్రటి అక్షరాలతో సమాధానం రాస్తారు. ఆ తరువాత సమయం అయిపోతుందనే ఆందోళనతో వేగంగా రాయడం ప్రారంభిస్తారు. గుండ్రటి అక్షరాలు కుదరవు. ఈ ప్రభావం మార్కులపై పడుతుంది. అన్ని ప్రశ్నలకు సమాధానాలు గుండ్రంగా రాయాలంటే సాధన తప్పనిసరి. – కేవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, చాపిరేవుల

చక్కటి చేతి రాత

- వాక్యాలు పైకి కిందకు లేకుండా వరుస క్రమంలో ఉండాలి.
- బొటన వేలు, మూడవ వేలికి మధ్య చూపుడు వేలు సాయంతో పెన్నును చక్కగా పట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల రాసే సమయంలో స్పీడుగా ముందుకు కదులుతుంది.
- పరీక్షల సమయంలో విద్యార్థులు తగినంత విశ్రాంతి తీసుకోవాలి. లేకపోతే ఆ ప్రభావం చేతి రాతపై పడుతుంది.
- మనసు ప్రశాంతంగా ఉంటే చేతిరాత చక్కగా వస్తుంది. సమాధాన పత్రంలో అక్షరాలు బాగుంటే ప్రతి సబ్జెక్టులో కనీసం నాలుగు నుంచి ఐదు మార్కులు పెరిగే అవకాశం ఉంది.
- అక్షరాలు బాగాలేకపోతే చాలా అన్ని సబ్జెక్టులపై చాలా మార్కులు కోల్పోవాల్సి వస్తుంది.

జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు



పోటీల్లో పాల్గొన్న యువత

నంద్యాల(న్యూటౌన్): స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో ఆదివారం నంద్యాల జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు యువజన సర్వీసుల శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్‌క్రాస్ సహకారంతో నిర్వహించారు. పోటీలకు 15- 29 సంవత్సాల వయస్సున్న వారు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ తన బోధనల ద్వారా భారత దేశ ఖ్యాతిని వివేకానంద విశ్వవాప్తం చేశారన్నారు. సెట్కూరు సూపరింటెండెంట్ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వామి వివేకానంద జీవిత సందేశంపై పోటీలు నిర్వహించామని చెప్పారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు లలితా సరస్వతి, శంకర్, నాగేంద్ర, ముఖ్యకార్య నిర్వహణ అధికారి దీప్తి పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో మహిళలు



ముందస్తు సంక్రాంతి సంబరాలు

నంద్యాల(వ్యవసాయం): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉమామహేశ్వర మహిళా మండలి, రమాసమేత సత్యనారాయణస్వామి దేవస్థానం చైర్మన్ యాడికి శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి సంబరాల పోటీలను ఆదివారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు, విశిష్టతలు, ఆచారాలను కాపాడేందుకు ముందస్తు సంక్రాంతి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలు, చిన్నపిల్లలకు రేగిపళ్లు, గాలిపటాలు, భోగి మంటలు వేయుట తదతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పోటీల్లో దాదాపు 200 మంది మహిళలు పాల్గొన్నారు. జ్యోతి, స్నేహలత, భవనాశి రమాదేవి, కీర్తి, లక్ష్మికల్యాణి పాల్గొన్నారు.